# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 19 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


భవిష్యత్తు అంతా సృజనాత్మకత విజ్ఞానంపైనే ఆధారం




## ఇందిరమ్మ ఇండ్లకు

# రంగం సిద్ధం

- అర్హులకు ఇచ్చేందుకే నిర్ణయం
- పేదరికాన్ని బట్టి ర్యాంకుల కేటాయింపు
- పూర్తయిన విచారణ ప్రక్రియ ఈనెల
- 21 నుంచి 25 వరకు గ్రామసభలు
- యాప్ ద్వారా రూపొందించనున్న జాబితా



**వైరా, జనవరి 18 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఆరు గ్యారెంటీలలో భాగంగా.. మహాలక్ష్మి పథకం.. గృహ జ్యోతి పథకం అమలు జరుగుతుంది. ఈ నేపథ్యంలో మరో నాలుగు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వ రంగం సిద్ధం చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయింది.గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజలనుండి వ్యతిరేకత..విమర్శలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.ఈ క్రమంలోనే ఈనెల 26వ తేదీన ప్రతిష్టాత్మక మైన పథకాలను అమలు చేసేందుకు ప్ర భుత్వం నిర్ణయించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయమై స్పష్టత ఇ చ్చారు.ఇందిరమ్మ ఇల్లు..రైతు భరోసా..సన్న బియ్యం..రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ మేరకు ప్రజాపాలనలో దరఖాస్తులు కూడా స్వీకరించిన సంగతి తెలిసిందే.దరఖాస్తుదారుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేశారు.అం దుకు అనుకూలంగా విచారణ కూడా చేస్తున్నారు.గ్రామాలలో ఎంతో మంది పేద ఇ ల్లు కోసం ఎదురుచూస్తున్నారు..గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఇస్తా మని లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మ్మ గృహాలు మంజూరు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.ఒక్కొక్క ని యోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తూ నిర్ణయించింది.అందులో భాగంగానే..ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి విచారణ చేశా రు.వివరాలను యాప్ లో రూపొందించారు.విచారణ పూర్తయింది. ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఈనేపథ్యంలో ర్యాం కుల ప్రకారం అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు కేటాయించేందుకు ప్రభుత్వం ని ర్ణయించింది.గృహాల కేటాయింపులో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకుంటు న్నారు.దరఖాస్తులను మాన్యువల్ గా కాకుండా మొబైల్ యాప్ ద్వారా సమగ్ర విచా రణ జరిపి ప్రాథమిక జాబితాను సిద్ధం చేశారు.యాప్ లో ఏడు రకాల ప్రశ్నలను నిక్షి ప్తం చేశారు.దరఖాస్తుదారుల గృహాలకు వెళ్లి వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో పొందుపరిచారు.పేదలు ఎవరు..ఇందిరమ్మ గృహాల అవ సరమా..తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని జాబితాలను సిద్ధం చేశారు.ఖ మ్మం జిల్లాలో దాదాపు ప్రచారం ప్రక్రియ ముగిసింది.ఏడు ప్రశ్నల ప్రకారం పేదరిక స్థా యి గుర్తిస్తారు.అందుకు అనుగుణంగా ర్యాంకులు కేటాయిస్తారు.ర్యాంకుల ఆధారంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఎంపిక జరుగుతుంది.ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు గ్రామ సభల్లో రూపొందించిన జాబితాలపై చర్చ జరుగుతుంది.ఆ తర్వాత లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు కేటాయిస్తూ నిర్ణయిస్తారు. గృహాలు తప్పనిసరి అనుకున్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పలు కోణాలలో అధికారులు విచారణ చేసి యాప్ లో పొందుపరిచిన అంశాల ప్రకారంగా లబ్ధిదారులను

మిగతా2లో

## వీరభద్రా..

# శరభ..శరభ..

కొత్తకొండ ఆలయంలో అగ్నిగుండాలు

అగ్ని గుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**భీమదేవరపల్లి, జనవరి 18 (నినాదం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా జనవరి 10న స్వామివారి కళ్యాణంతో బ్రహ్మోత్సవాలు మొదలై శనివారం జరిగిన అగ్నిగుండాలతో

మిగతా2లో





## జాతీయ రహదారిపై

# వాహన రాకపోకలకు ఇబ్బంది

**అదిలాబాద్ బ్యూరో, జనవరి 18 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లాలోని రేపల్లెవాడ గ్రామంలో గల శ్రీరామ జిన్నింగ్ మిల్లు మరియు మహేశ్వరి జిన్నింగ్ మిల్లులలోని పార్కింగ్ స్థలంలో

మిగతా2లో



# సమస్తం సర్వేమయం...?

- గ్రామాల్లో రేషన్ దరఖాస్తుల్లో వింత చోద్యాలు..
- కుల గణనలో తెల్లకార్డు లేదన్న వారి పేర్లు జాబితాలో...
- కులగణన సర్వేలో లోపం వల్లే ఈ పొరపాటు...
- జాబితాలో పేరు లేని పేదలకు దక్కని ఊరట
- రేషన్‌కార్డు లిస్ట్ అంటూ వాట్సప్‌లలో హల్చల్..
- ఫైనల్ లిస్ట్ కాదంటూ అధికారుల సమాధానం...

**కోదాడ, జనవరి 18 (నినాదం న్యూస్):** సమాజంలో ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు నెలనెలా రేషన్ కోసం, ఆరోగ్యశ్రీ ఇతర సంక్షేమ పథకాలకు తెల్ల రేషన్ కార్డుల ప్రామాణికం అయితే, ఈ రేషన్ కార్డులేని కుటుంబాల జాబితాను ప్రభుత్వం రూపొందించి

మిగతా2లో

## వీరభద్రా..శరభ..శరభ..



(మొదటిపేజీ తరువాయి..)

ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు ముగిసాయని ఆలయ అర్చకులు, ఈవో,ఉత్సవ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్త తెలిపారు.శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ అగ్ని గుండాల కార్యక్రమంలో భక్తులు వీరభద్రా..శరభ.. శరభ.. అంటూ అగ్నిగుండాల్లోంచి నడుచుకుంటూ వెళ్లారు. మొక్కుల్లో చెల్లించేందుకు కొందరు, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని మరికొందరు అగ్నిగుండా లోంచి నడుచుకుంటూ వెళ్లేందుకు భక్తులను పోటీపడ్డారు.దక్ష యజ్ఞానికి ప్రతిరూపమైన అగ్నిగుండ కార్యక్రమానికి ముందుగా అగ్నినీ ప్రతిష్టించారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై సాయిబాబు, పోలీస్ సిబ్బందితోపాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అగ్నిగుండాల్లో నుంచి నడిచి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆలయ ఈవో పి కిషన్ రావు, అర్చకులు కాంచనపల్లి రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భవిష్యత్తు అంతా సృజనాత్మకత విజ్ఞానంపైనే ఆధారం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి జనవరి 18( నినాదం న్యూస్)**
శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 7 నుండి 9 వరకు జరిగిన రాష్ట్రస్థాయి విజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను కలెక్టర్ అభినంధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. భవిష్యత్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం గర్వకారణం అని తెలిపారు విద్యార్థినీ,విద్యార్థులకు ఎంతో ప్రయోజికంగా ఎదగాలన్నారు.ఇదీ స్ఫూర్తితో ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత స్థాయి ప్రదర్శనలో రాణించి జిల్లాను మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో విద్యాధికారి రాధాకిషన్, సైన్స్ అధికారి అభవురి రాజిరెడ్డి Amo సుదర్శన మూర్తి పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహన రాకపోకలకు ఇబ్బంది

(మొదటిపేజీ తరువాయి..)

నిలపాల్సిన పత్తి వాహనాలను, ఎదురుగా గల జాతీయ రహదారిపై పాదాచారులకు,ద్విచక్ర వాహనాలకు,త్రిచక్ర వాహనాలకు కేటాయించిన స్థలాన్ని వాడుకోవడం వలన ద్విచక్ర మరియు త్రిచక్ర వాహనాలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ద్విచక్ర, త్రిచక్రా వాహనాలకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రమాద బీమా కూడా వర్తించని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు స్పందించి జాతీయ రహదారిలో వాహనాలు నిలపకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిగణలో నికి తీసుకొని యాప్ లో ర్యాంకులు కేటాయిస్తారు.రూపొందించిన ఏడు ప్రశ్నలు పే దరికం నిర్ధారించేందుకే దోహదపడుతుంది.దరఖాస్తుదారుడుకి గృహం ఉన్నప్పటికీ ఎలాంటి గృహం..పెంకుటిల్లు.. డాబా..ఆదాయం..వృత్తి..తదితర వివరాలను ధృవీ కరిస్తారు.ఆధార్ కార్డు ప్రకారం గతంలో గృహం పొందారా..కుటుంబాల ఆర్థిక పరిస్థి తిని సైతం తెలుసుకుంటారు.ఇంటి పన్ను..ఆదాయం పన్ను వాహనాలు..బ్యాంకు రుణాలు పొందారా.. తదితర అంశాలను గుర్తిస్తారు.పట్టాదారు పాస్ పుస్తకం ఉంటే భూమి వివరాలను సైతం తెలుసుకుంటారు.360 డిగ్రీల కోణంలో వివరాలు సేకరిం చే అవకాశం ఎక్కువగా ఉంది.అంతేకాకుండా ఉపాధి కూలీలు..సాధారణ కూలీలు.. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు.. నిరుపేద వితంతువులు.. దివ్యాంగులు.. సంపా దన మార్గం లేని వారు.. సఫాయి కర్మచారిలకు ర్యాంకులు కేటాయిస్తారు. ఊరిలో ఎక్కువమంది నిరుపేదలు ఉంటారు కాబట్టి ఎక్కువ ర్యాంకులు పొందవచ్చు.గృహా లను కూడా మంజూరు చేస్తారు.గ్రామాల వారిగా లబ్ధిదారుల జాబితా లను తయా రుచేసి ఈనెల 21 నుంచి నిర్వహించే గ్రామ సభలో ప్రదర్శిస్తారు. అభ్యంతరాలను స్వీకరిస్తారు.మార్పులు..చేర్పులు చేసి గ్రామసభ ఆమోదం పొందుతారు.వివరాల ను కేంద్ర ప్రభుత్వాన్ని సైతం పంపుతారు. జాబితాలో పేర్కొన్న వారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తారు. జాబితాలను అధికారులు జిల్లా కలెక్టర్ కు పంపగా వారు పరిశీలించిన అనంతరం జిల్లా ఇన్చార్జిమంత్రికి జాబితాను అందజేస్తారు.ఈనెల 26 వ తేదీన ఇందిరమ్మ గృహల పథకం అమలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.గృహా ల నిర్మాణం ప్రారంభం కాగానే ముందుగా రూ.లక్ష విడుదల చేయనున్నారు.ఆ తరు వాత పనుల ప్రగతిని బట్టి మిగిలిన పైకం మంజూరు చేస్తారు.స్థానిక సంస్థల ఎన్నిక లు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం పథకాలను అమలు చేసే విషయంలో వేగం పెంచుతుంది.బీసీలకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు కార్యచరణ సిద్ధం చేసింది.సబ్సిడీపై బీసీ కార్పొరేషన్ ద్వారా పథకాల అమలకు ప్ర ణాళికలను అధికారులు తయారు చేస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తే నాటికీ పథకాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. నిధు లు కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే విమర్శలు వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధికమించి ముందుకు సాగుతుంది.విచారణ పూర్తి గావించారు.దరఖాస్తులు పెద్ద మొత్తంలో రాగా నియో జకవర్గానికి 3,500 గృహాలు మాత్రమే ప్రభుత్వం ఇవ్వనుంది.మిగిలిన వారు రెండో విడత గృహాల కోసం ఎదురు చూడక తప్పదు.కాగా కొత్తగా రేషన్ కార్డులు కోసం ప ది సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నారు.ఇది ఇలా ఉండగా..సాగుకు యోగ్యంగా ఉన్న భూములు మాత్రమే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ప్రభుత్వం అందించనుం ది.ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున ఈనెల 26 నుంచి రైతుల ఖాతాలలో జమ చేయనుంది.ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులకు రైతు భరోసా అందుతుంది.

# సమస్తం సర్వేమయం...?

(మొదటిపేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని , మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలకు పంపింది. ఈ జాబితాపై వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రభుత్వ అధికారులు సర్వే ప్రారంభించారు. ఈ జాబితా చూసిన గ్రామస్తులు, అధికారులు అవాక్కవుతున్నారు. ఎందుకంటే ఆ గ్రామంలో భూస్వాములు, వ్యాపారులు కూడా జాబితాలో ఉన్నారు. ఇలా ఎందుకు జరిగిందని ఆరాతీస్తే.. ఇటీవల జరిగిన బీసీ కులగణన సర్వేలో వివరాల నమోదులో లోపమే ఇందుకు కారణమని పలువురు అధికారులు వెల్లడించారు.

**ఏం జరిగింది?**

ఇటీవల సామాజిక కులగణనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఆ సమయంలో చాలా మంది తమ కుటుంబాలకు రేషన్ కార్డు లేదు అని చెప్పారు. అందులో రేషన్ కార్డు లేని పేద, మధ్య తరగతి కుటుంబాలతోపాటు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు భూస్వాములు, వ్యాపారులు ఇతరులు తమకు రేషన్ కార్డులేదని చెప్పారు. వచ్చిన ఎన్యూమరేటర్లు కూడా అవే వివరాలు నమోదు చేసుకుని వెళ్లిపోయారు. అప్పుడు రేషన్ కార్డు కాలమ్ లో లేదని తెలిపిన పేద, ఉన్నత వర్గాలకు చెందిన అందరి పేర్లు ప్రత్యక్షమయ్యాయని అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేస్తున్న వారి ఐడీ నంబర్లు రాసు కోవడం వల్ల వారి పేర్లు రాలేదని, మిగిలిన వారి పేర్లు జాబితాలో వచ్చాయని వివరిస్తున్నారు. ఈ జాబితాలో అర్హులను గుర్తించేదుకు మున్సిపాలిటీ లు, గ్రామపంచాయతీల్లో సర్వే జరుగుతోంది. అనంతరం గ్రామసభల్లో ఈ జాబితాలను ప్రదర్శించి అభ్యంతరాల ఆధారంగా చర్యలు చేపడతారు.

**జిల్లా వ్యాప్తంగా 14 వేల మంది దరఖాస్తులు...**

సూర్యాపేట 2017 తర్వాత నూతన కార్డుల కోసం 14వేల మంది వరకు పేదలు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే రేషన్‌కార్డులు ఉండి అందులో వారి కుటుంబ సభ్యుల పేరు కొత్తగా నమోదు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 20,556 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను తహసీల్దార్లు విచారించి అర్హుల జాబితాను సిద్ధంచేశారు. వీరికి నేటికీ కొత్త కార్డులు మంజూరు కాలేదు. కాగా, ఎనిమిది నెలల క్రితం 2017లోపు దరఖాస్తు చేసుకున్న సుమారు 20వేల మందికి మాత్రం నూతన కార్డులు పంపిణీ చేశారు. జిల్లాలో చాలా మంది ఇతర పనుల నిమిత్తం వేరే ప్రాంతాలకు వలస వెళ్లారు. జిల్లా కేంద్రంతో పాటు సమీపంలో ని పలు గ్రామాల ప్రజలు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు కూలీ పనుల నిమిత్తం వెళ్లారు. తాపీ మేస్త్రీ, సెక్యూరిటీ గార్డులు, కూలీలుగా హైదారబాద్‌లో జిల్లా వాసులు చాలా మంది పనిచేస్తున్నారు. వీరిలో చాలామందికి రేషన్ కార్డులు లేవు. వీరు తిరిగి స్వగ్రామాలకు చేరాక నూతన రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రభు త్వ గడువు మేరకు వీరు దరఖాస్తు చేసుకోకపోవడంతో నేటికీ కొత్త కార్డులు రాలేదు. ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత బియ్యం నిరుపేదలకు ఆసరాగా ఉంటాయి. అయితే రేషన్ కార్డు లేకపోవడం తో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబ సభ్యులు పేరు నమోదు కు దరఖాస్తు చేసుకున్న వారికి సైతం ప్రభుత్వం నూతన కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబ సభ్యుల సంఖ్య మేరకు పూర్తిస్థాయిలో ఉచిత బియ్యం అందడం లేదు. గతంలో చేసిన దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోకుండా కులగణన సర్వేను పరిశీలనకు తీసుకోవడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**జాబితాలో లేని వారిపై మౌనం...?**

చాలాచోట్ల రేషన్ కార్డు జాబితాలో కొందరు పేదలకు చోటు దక్కలేదు. వీరికి జరిగిన విషయం తెలియక శ్రీమంతులు, రిటైర్డ్ ఉద్యోగుల పేర్లు జాబితాలో ఎక్కి.. తమ పేర్లు ఎక్కకపోవడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు మౌనం వహిస్తున్నారు. రేషన్కార్డుకు దరఖాస్తు చేసుకుని, అన్ని అర్హతలు ఉండీ.. జాబితాలో చోటు దక్కని పేదలకు దరఖాస్తు చేసుకునేందుకు తిరిగి ఎప్పుడు అవకాశం కల్పిస్తారు? అన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు. అది ప్రభుత్వం చేతిలోనే ఉందని, దానిపై తమకు ఎలాంటి సమా చారం లేదని రెవెన్యూ, గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# ఓవర్ టేక్ చేయబోయి అదుపుతప్పి..

**కోదాడ/మునగాల, జనవరి 18 (నినాదం న్యూస్):**
ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయే అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన సంఘటన మునగాల మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... మునగాల మండలం తాడువాయి గ్రామానికి చెందిన గట్టు ఉపేందర్ మఠంపల్లి లోని ఎమ్మార్వో ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం తాడువాయి గ్రామంలోని తన ఇంటికి ఇంటికి వస్తున్న క్రమంలో మునగాల మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ దాటిన తర్వాత తన ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయుచుండగా మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు కుడివైపు ఉన్న డివైడర్ కు ఢీకొట్టడంతో డివైడర్ మీద పడడంతో బలమైన గాయాల తగిలాయి. 108 అంబులెన్స్ లో కోదాడ ప్రైవేట్ హాస్పటల్ కి తరలించగా మృతుడు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లుగా ఎస్సై తెలిపారు. మృతుడి భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలే

**- క్రీడల ద్వారా ప్రతిభను గుర్తించవచ్చు**

**- భూపాలపల్లి సీఐ నరేష్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని భూపాలపల్లి సీఐ నరేష్ అన్నారు. భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం గ్రామంలో స్వర్గీయ సుంకర స్వర్ణలత స్మారకార్థం డాక్టర్ సుంకర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మహాముత్తారం భూపాలపల్లి అటవీ గ్రామాల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో18 గ్రామాల జట్లు పాల్గొనగా గొల్లబుద్ధారం, కమలాపూర్ జట్లు ఫైనల్‌కు చేరాయి. ఈ టోర్నమెంట్‌లో యూత్ టీం మొదటి స్థానంలో నిలువగా వారికి ట్రోఫీతో పాటు రూ.10,116, ద్వితీయ బహుమతి రూ,5,116లతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నిర్వహించే టోర్నమెంట్‌ల ద్వారా గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించవచ్చన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగుతూ జిల్లా, రాష్ట్ర స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్ల బుద్ధారం పీజీహెచ్‌ఎం మండల రవీందర్ రెడ్డి, భూపాల్ పల్లి సాంస్కృతిక శాఖ అధ్యక్షులు సంజీవరావు, పిఏసిఎస్ డైరెక్టర్లు నునావాత్ రాజన్న, చేపూరి మధుసూదన్ రెడ్డి, గొల్ల బుద్ధారం మాజి సర్పంచులు పక్కల మాధవి మల్లయ్య, గూగుల్ జ్యోతి మాన్సింగ్, అజ్మీర జైపాల్, లావుడియా దాసు నాయక్, ఎంపీటీసీ బొడ్డు సమ్మయ్య దేవస్థానం కమిటీ అధ్యక్షులు కాటం తిరుపతి రెడ్డి, పలు సంఘాల నాయకులు కాసర్ల దేవేందర్, అజ్మీ గోపి, భూక్య గోపి , వాంకుడోత్ గోపి, గరిమెళ్ళ నరసింహారెడ్డి, అజ్మీర జైపాల్, అంబాల రాజయ్య, ఆర్ఎంపీ డాక్టర్లు కాసం అశోక్ రెడ్డి, కుమార్, భాస్కర్, గాదం కుమార్ యూత్ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ గోగు లక్ష్మీనారాయణ, గోపాల్, జయపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ప్రమోషన్ పొందిన వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం




**కోదాడ/అనంతగిరి, జనవరి 18 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తేజావత్ వెంకటేశ్వర్లకు ఎస్ఐగా ప్రమోషన్ లభించింది. మఠంపల్లి మండలానికి చెందిన వెంకటేశ్వర్లు పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచలంచలుగా పదోన్నతులు పొంది ఎస్సైగా ఎదిగారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పదోన్నతి రావడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు ఎస్సైగా పదోన్నతి పొందడం పట్ల ఖానాపురం మాజీ ఎంపీటీసీ భానోత్ ప్రసాద్, ఎం వెంకట్రాం,రాము అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ సమక్షంలో ఘనంగా సన్మానించారు..

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, జనవరి 18 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలను పుంస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో శనివారం ఆయన అభిమానులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణి చేశారు. వివిధపార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, అంతటి విజయ బాలరాజు , పోలోజు వనజ అనీల్ , కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి , దండ హిమబిందు అరుణ్ , బొడిగే అరుణ బాలకృష్ణ , తాడూరు శిరీష పరమేష్ ,సందగళ్ళ విజయ సతీష్ , ఉబ్బు వరమ్మ వెంకటయ్య ,గోపగొని లక్ష్మణ్ ,కామిశెట్టి శైలజ భాస్కర్ ,యం.డి. బాబా షరీఫ్, పలు పార్టీల రాజకీయ ప్రముఖులు, వ్యాపార వేత్తలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, పారిశుధ్య కార్మికులు, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్రమ రవాణా చేస్తున్న గోవుల వాహనం పట్టివేత




**చౌటుప్పల్, జనవరి 18 (నినాదం న్యూస్):** అక్రమంగా రవాణా చేస్తున్న గోవుల వాహనం పట్టుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. పంతంగి టోలేగేట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా కోదాడ నుండి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా చేస్తున్న టిఎస్29టిఎ3458 నెంబర్ గల వాహనంలో 6 ఆవులను తరలిస్తుండగా పట్టుకున్నారు. డ్రైవర్ ఆరీఫ్, హెల్పర్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆవులను జియాగూడ గోశాలకు తరలించారు.

## ఐదేళ్ళలో 150 కోట్లతో అభివృద్ధి పనులు



**చౌటుప్పల్, జనవరి17 (నినా దం న్యూస్):** గత ఐదేళ్ళలో చౌటుప్పల్ పట్టణంలో 150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో 100కోట్లు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం 90శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. అమృత్ పథకం క్రింద ట్యాంకుల నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. 32 కోట్లతో 100 పడకల హస్పిటల్ నిర్మాణం, 10 కోట్లతో ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మాణం, 18 కోట్లతో చిన్నకొండూరు రోడ్డు నిర్మాణం, 10 కోట్లతో వలిగొండ రోడ్డు విస్తరణ కార్యక్రమము చేపడుతున్నామని అన్నారు. చౌటుప్పల్‌కు మెట్రో ట్రైన్ విస్తరణ పొడగింపు కోసం ప్రతిపాదించామన్నారు.

## తెలుగోడి గుండెల్లో గుడి కట్టుకున్న మహనీయుడు ఎన్టీఆర్

**-దేప శ్యాంసుందర్ ముదిరాజ్**



**చౌటుప్పల్, జనవరి18 (నినాదం న్యూస్):** దివంగత నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి పురస్కరించుకుని శనివారం నందమూరి యువసేన నాయకులు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాం సుందర్ ముదిరాజ్ తన నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి,తెలుగుభాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగువారి ఆత్మగౌరవం,కోసం కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనమన్నారు. తెలుగోడి గుండెల్లో గుడి కట్టుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో సిలివేరు బిక్షపతి,రాచర్ల ఈశ్వర్,గుండ్ల లింగస్వామి,సత్యబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అనాధశ్రమంలో అన్నదానం



**చౌటుప్పల్, జనవరి 18 (నినాదం న్యూస్):** మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చెరుకు లింగస్వామిగౌడ్ ఆధ్వర్యంలో అమ్మ, నాన్న అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా పబ్బురాజుగౌడ్ భవిష్యత్‌లో అత్యున్నతమైన పదవులు అలంకరించాలని కోరుతూ ,ఆయురారోగ్యలతో ఉండాలని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనరెడ్డి , మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్ కౌన్సిలర్‌లు బోడిగె, అరుణ బాలకృష్ణ గౌడ్, బాబాషరీఫ్, నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, రాచకొండ బార్గవ్, బొబ్బిల్ల మురళి, ఊదరి నర్సింహ, ఊదరి మహేష్, మాదగాని శేఖర్, బోంగు, జంగయ్య గౌడ్, ఎస్‌కె జానిబాబు, గౌస్‌ఖాన్, బండమీది ఎల్లయ్య, వర్కాల రాజు, వర్కాల రాజు, కామిశెట్టి వెంకటేష్ గుప్త, పస్తం గంగారం పాల్గొన్నారు.

## బైక్ బోల్తా పడి వ్యక్తి మృతి..

**.కోదాడ జనవరి 18 (నినాదం న్యూస్):** బైక్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట గ్రామానికి చెందిన రావి రోహిని ప్రసాద్ (35) హైదరాబాదులోని ఓ బట్టల దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండుగ నిమిత్తం తన స్వగ్రామానికి వచ్చి. తిరిగి తన ద్విచక్ర వాహనంపై హైదరాబాదు వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో కోదాడ 65 నెంబర్ జాతీయ రహదారిపై న్యూ విజన్ స్కూల్ వద్ద ద్విచక్రవాహం అదుపుతప్పి బోల్తాపడి రోహిణి ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని సోదరుడు రజిని ప్రసాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.



# ప్రశ్నించే గొంతు మూగబోయింది

**చెప్యాల ప్రభాకర్ మరణం పేద బలహీన వర్గాలకు తీరనిలోటు - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**భీమదేవరపల్లి జనవరి 18 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బహుజన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ కుటుంబాన్ని శనివారం రోజు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి పరామర్శించారు. తెలంగాణ ఉద్యమకారుడు దళిత బహుజన నాయకుడు చెప్యాల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిన్ననాటి నుండే అభ్యుదయ భావాలు కలిగిన చెప్యాల ప్రభాకర్ చిన్నతనంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసినారు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్రగా పోషించి మాతో పాటుగా అనేక పోరాటాలలో తన వంతు సహకారం అందించిన మహానేత చనిపోవడం బాధాకరం వారి లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు కాక కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు , హనుమకొండ జిల్లాకు తీరని లోటుగా బాధాకరం వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అన్నారు. వారి ఆశయ సాధన కోసం ఈ ప్రాంత ప్రజలకు పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు విద్యా వైద్యం ఉపాధి ఇళ్ల స్థలాలు



ఇండ్లు దక్కేవరకు ప్రజా ఉద్యమాలు ప్రోత్సహిస్తామని చాడ వెంకట రెడ్డితెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపే మల్లేష్, నాయకురాలు గూడెం లక్ష్మి, దళిత నాయకులు రేణికుంట్ల బిక్షపతి,మాట్ల వెంకటస్వామి, కండే సుధాకర్, చేప్యాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**భీమదేవరపల్లి జనవరి 18 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వీరభద్రస్వామి వారిని శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేద మంత్రోచరణలతో స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘం బైలా పై శిక్షణా కార్యక్రమం



**కోదాడ/అనంతగిరి ,జనవరి 18 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని మండల మహిళ సమైక్య కార్యాలయం నందు ఏపిఎం లక్ష్మి ఆధ్వర్యంలో వీఓఏ లకు శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెర్ఫ్ నిర్వహించే అన్ని రకాల పనులపై అన్ని గ్రామాల వివోఏ లను రివ్యూ చేసి,గ్రామసంఘం బైలా పైన శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీ లక్ష్మి ల్,ఏసు,వివోఏలు పాల్గొన్నారు.

## ఉద్యమానికి సిద్ధం..బిఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కడతాం..



**కోదాడ, జనవరి 18 (నినాదం న్యూస్):** నాటి తెలంగాణ ఉద్యమ సమయంలో పెట్టిన కేసులకి అధరలే... నేడు అధికార పార్టీ కాంగ్రెస్ బెదిరింపులకు బెదరలే... ఉద్యమ స్ఫూర్తితో కవితక్క వెంట కదం తొక్కుతూ తిరిగి బీఆర్ఎస్ పార్టీకి అధికారం పట్టం కట్టేంతవరకు పట్టిన జెండా, బిగించిన పిడికిలి విడవమని తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు గన్న శ్యామ్ అన్నారు. శనివారం హైదరాబాద్ పట్టణంలో ఎమ్మెల్సీ కవితను పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం కొత్త ఉద్యమాన్ని శ్రీకారం చుట్టిన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితకు పూర్తి మద్దతు ప్రకటించారు. వారి అడుగుజాడల్లో రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలిపించి అధికారంలోకి తెచ్చేంత వరకు కవిత వెంట పోరాటం కొనసాగిస్తామన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కమిటీలో ఎన్నికలలో ఉద్యమ నాయకత్వం కు మొదటి ప్రాధాన్యత ఇస్తానని చెప్పడం గొప్ప విషయమని ఇది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ద్రోహదపడుతుందన్నారు. నిజమైన బీసీల పక్షపాతి పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని వారు పేర్కొన్నారు.

# ఎన్టీఆర్‌పై ఎనలేని అభిమానం..

**- సొంత ఖర్చులతో 29 ఏండ్లుగా అన్నదాన కార్యక్రమం**
**- ప్రతి జనవరి 18 న గ్రామంలో పండుగ వాతావరణమే**
**- ఎన్ని ఆటంకాలు వచ్చినా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామంటున్న కుటుంబం**

**కోదాడ/అనంతగిరి, జనవరి 18 (నినాదం న్యూస్):** తెలుగోడి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు... ప్రతి పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలి అని కిలో రెండు రూపాయలకు ఉచిత బియ్యం ప్రవేశపెట్టిన ఉదాసీనుడు... అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తూ... బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి అందలమెక్కించిన నేత... అన్ని వేషధారణలతో ప్రజలను మెప్పించి... రాజకీయాలంటే కేవలం రాచరికం కాదని... అది అందరికీ హక్కులను ఇచ్చే గొప్ప వేదిక అని ప్రశ్నించే తత్వాన్ని ప్రజలకు నేర్పిన ధీరోదాత్త్యుడు... ఆయనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు.... తెలుగోడి గుండెల్లో ఇప్పటికీ ఎప్పటికీ నిలిచే మన ఎన్టీవోడు... ఆయన మరణించి 29 సంవత్సరాలు అయినా ఆయన పాటలేని సినిమా ....ఆయన మాటలేని ఊరు...ఆయన బాటలేని రాజకీయం ఎక్కడ కనిపించదు... ప్రతి గ్రామీణ ప్రాంతంలో ఆయన అభిమానులు వందల సంఖ్యలో ఇంకా ఉన్నారు అంటే అది ఎన్టీఆర్ కు వారిచ్చే గౌరవం, అభిమానం... ఒక్క రూపాయి ఆశించకుండా ఇప్పటికీ ఆయన మీద తన అభిమానం చాటే అనేకమంది అభిమానులు ఉన్నారు... అందులో ఒకరిగా నిలుస్తున్నారు సూర్యాపేట జిల్లా అనంత గిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ నాగేశ్వరరావు కుటుంబం... నాగేశ్వరరావు సతీమణి ఈశ్వరమ్మ, పెద్ద కుమారుడు వెంకట రంగారావు ,చిన్న కుమారుడు నరేష్ ఎన్టీఆర్‌కి వీర



అభిమానులు... ఎన్టీఆర్ పై అభిమానాన్ని ప్రతి ఏటా జనవరి 18 వ తారీఖున ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఒక పండుగలా గ్రామములో నిర్వహిస్తారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని పేరు పేరునా పిలిచి అన్నదానం కార్యక్రమం చేసి అన్న గారి ఆశయాలను సాధించాలని కోరుతారు. గత 29 సంవత్సరాలుగా తమ సొంత ఖర్చులతో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం చేసి అందరి చేత శభాష్అనిపించుకుంటున్నారు నాగేశ్వరరావు కుటుంబం... నాగేశ్వరరావు కుమారులు రంగారావు, నరేష్ లు సైతం నాన్న బాటలోనే నడుస్తూ ఎన్టీఆర్ పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకుంటూ ప్రతి ఏటా వర్ధంతి కార్యక్రమం ఘనంగా ఏర్పాట్లు చేస్తూ విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు... తెలుగు నేల ఉన్నంతకాలం తెలుగోడు సగర్వంగా ఎలుగెత్తి చెప్పుకునే పేరు ఎవర్ గ్రీన్ ఎన్టీఆర్ అని మా ప్రాణం ఉన్నంతవరకు వర్ధంతిని ప్రతి ఏటా నిర్వహిస్తామని నినాదం పత్రికతో వారు పేర్కొన్నారు... శనివారం గ్రామంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో, తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జొన్నలగడ్డ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను అభినందించారు...

# ఉప్పుగండ్ల శ్రీనును పరామర్శించిన ఎర్నేని

**కోదాడ,జనవరి 18 (నినాదం న్యూస్):** టిడిపి నాయకులు ఉప్పు గండ్ల శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డారు. హైదరాబాదులో చికిత్స అనంతరం ప్రస్తుతం కోదాడ పట్టణంలో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం శ్రీనివాసరావును కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస రావు మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని వారు త్వరగా కోలుకొని క్రియాశీల రాజకీయాలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎర్రవరం పిఎస్ఏ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు



# ఏంది సార్...
# మా జీవితాలతో చెలగాటం...?

- ఓఎంఆర్ షీట్లపై తప్పుడు హాల్ టికెట్ నెంబర్లు బబ్లింగ్ చేసిన వైనం
- తప్పు తెలుసుకుని దిద్దడంతో ఓఎంఆర్ షీట్‌కి రంధ్రం
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఇన్విజిలేటర్లు పై చర్యలు తీసుకోవాలి
- నవోదయ సెంటర్ ముందు ఆందోళన చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు : టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**కోదాడ జనవరి 18(నినాదం న్యూస్):**పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కేంద్రంలో కొంత మంది ఇన్విజిలేటర్లు విద్యార్థుల జీవితాలతో చలగాటమాడు తున్నారు. శనివారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవోదయ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించారు. పరీక్షా సమయం కాగానే ఓఎంఆర్ షీట్ అందించారు. ఇన్విజిలేటర్ విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్ ను బబ్లింగ్ చేశారు. కానీ రావులపెంట మోక్షిత్ అనే విద్యార్థి రోల్ నెంబర్ 3612924 కాగా 9612924గా బబ్లింగ్ చేయడంతో విద్యార్థి ఇన్విజిలేటర్ ను రోల్ నెంబర్ తప్పుగా దిద్దారు అని ప్రశ్నించాడు. దీంతో ఇన్విజిలేటర్ 9 అంకెను గట్టిగా రబ్ చేయడంతో రంధ్రం పడిందని అనంతరం మూడు అంకెలు బబ్లింగ్ చేసిందని తెలిపాడు. అదేవిధంగా జి గాయత్రి అనే విద్యార్థిని రోల్ నెంబర్ 3612963ని కూడా తప్పుగా బబ్లింగ్ చేసినట్లు ఆరోపించారు. విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కోసం శిక్షణ తీసుకున్నారు అని తెలిపారు. తీరా పరీక్షా కేంద్రంలో వారి జీవితాలతో తప్పుడు హాల్ టికెట్ నెంబర్లు వేసి ఇన్విజిలేటర్లు చెలగాటం ఆడారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సదరు నవోదయ సెంటర్ ఇన్సిరేటర్లన పరీక్ష నిర్వాహకులను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించగా ఏం చేస్తారో చేసుకోండి అని తెలిపారని వాపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొన విషయాన్ని ఆరా తీశారు. వారిని పోలీస్ అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కారు ప్రమాదంలో నైట్ వాచ్మెన్ మృతి



**కోదాడ/అనంతగిరి,జనవరి 18 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నైట్ వాచ్మెన్గా పనిచేస్తున్న మెహరాజ్ అలీ సిద్ధిపేటలో జరిగిన కారు ప్రమాదంలో శనివారం మృతి చెందాడు. ఆయన ప్రయాణిస్తున్న కారు నిలిచి ఉన్న డీసీఎంను బలంగ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఆయన మృతిపట్ల ఎంఈఓ తల్లాడ శ్రీనివాస్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం, ఉపాధ్యా యులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

## శాస్త్రీయ నృత్యంలో భూపాలపల్లి చిన్నారికి అవార్డు

**భూపాలపల్లి, జనవరి 18 (నినాదం న్యూస్):** భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన చిన్నారి నిహీరా సంక్రాంతి జాతీయ ఉత్సవాలలో పాల్గొని తనదైన శైలిలో నృత్యాన్ని ప్రదర్శించి జగత్ విద్యాత అవార్డు సాధించి అందర్నీ ఔరా అనిపించింది. ఖమ్మం భక్త రామదాసు ఆడిటోరియంలో స్వర్ణ మాధురి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి జాతీయ ఉత్సవాలలో భూపాలపల్లి పట్టణానికి చెందిన భువనగిరి శ్రీకాంత్ రవళి ఇలా కుమార్తె చిన్నారి నిహీరా పాల్గొంది. శాస్త్రీయ నృత్యంలో భాగంగా భరతనాట్యం విభాగంలో ప్రదర్శనను ఇచ్చి ఈ అవార్డును సొంతం చేసుకుంది. నిహీరా అవార్డును సాధించడం పట్ల కవులు కళాకారులు కార్యక్రమం పాల్గొన్న అతిథులు అందరూ పాపను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు శ్రీకాంత్ రవళిలో కార్యక్రమ నిర్వాహకులకు, నృత్య గురువు నాని మాస్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గడపకు చేర్చాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి



**మంగపేట, జనవరి 18 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క గడపకు చేర్చాలని, ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందిం చాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీతో పాటు 14 ఎంపీటీసీ స్థానాల్లో 14 కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి సీతక్క , కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశో సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లూరు నుండి కమలాపురం గ్రామం వరకు ఉన్న ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఒక్కో ఎంపీటీసీ స్థానం పరిధిలోని ఒక్కో క్లస్టర్ల వారిగా, ఒక్కో క్లస్టర్ కు ఐదు నుండి ఏడు మంది వరకు ఇంచార్జి లను నియమించారు. ఈ సందర్భంగా మైల జయరాంరెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు రాష్ట్ర నలుమూలల ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిందని, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, చదువుకునే యువతకు విద్య వికాసం పథకం, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ను అందిస్తున్నామని, అదే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులు అయిన ప్రతి ఒక్క కుటుంబంకు రేషన్ కార్డును మంజూరు చేస్తూ ఫిబ్రవరి నుండి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను, ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి, ప్రతి ఊరు, వాడ వాడ గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని అన్నారు. ములుగు జిల్లాలో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లిని నూతన మండలంగా ఏర్పాటు చేసి, ఏటూరునాగారంను రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి, ఏటూరునాగారం బస్సు డిపోను ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉందని, రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, యూత్ నాయకులు, గ్రామ నాయకులు సీతక్క అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**మంగపేట, జనవరి 18 (నినాదం న్యూస్):** బస్టాండ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని సంబంధిత గుత్తేదారుని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు. మంగపేట బస్ స్టేషన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని (కేజీబీవీ పాఠశాల) సందర్శించి పాఠశాల ఆవర ణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సంబందిత అధికా రులను ఆదేశించారు. అంతకు ముందు గంపోని గూడెంలోని మార్కెట్ గోడౌన్ ల వద్ద ఉన్న ఆదివాసి సమ్మక్క సారలమ్మ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వృత్తి స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, వ్యవసాయ శాఖ మండల అధికారి నేదునూరి చేరాలు, ఎంపీపీ మమత, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఏఈఓ ఆక మహేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శులు సురేష్, సలీం, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మంగపేట, జనవరి 18 (నినాదం న్యూస్):** స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మంగపేట మండల కమ్మ సంఘం, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ అభిమానుల ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహానీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ దయాని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది, నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన, స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాసరావు, నర్ర శివప్రసాద్, జాగర్లమూడి నాగేశ్వర రావు, ఎల్వీజీ.నాయుడు, వల్లెపల్లి శివప్రసాద్, తోట రమేష్,కొడవలి రఘు, నర్రా శ్రీధర్, పచ్చా శేషగిరిరావు, పోతుమర్తి రమేష్, పోతుమర్తి రాణి, కొప్పాక హన్మంతరావు, మండవ రామకృష్ణ, మలినేని వెంకటేశ్వర రావు ,నందిగాం కృష్ణ, ఎల్వీ.ముత్యాలు, పత్తిపాటి సుబ్రహ్మణ్యం, బోడెంపూడి రాఘవ రావు, ఘంటా భగీరధుడు, తాటికొండ వెంకటేశ్వర రావు ( చౌదరి ), ఉప్పలపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో కెనరా బ్యాంక్ బ్రాంచి ప్రారంభం





**వైరా జనవరి 18 (నినాదం న్యూస్)** విద్యా, వ్యాపార రంగాలు విస్తరిస్తున్న వైరా పట్టణం లో బస్టాండ్‌కు అతి సమీపంలో మధిర రోడ్డులో శనివారం కెనరా బ్యాంక్ బ్రాంచి ని ప్రారంభించారు. బ్యాంక్ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ కెఎస్ మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బందితో పూజలు నిర్వహించిన అనంతరం ఖాతాదారుల సమావేశంలో మాధవి మాట్లాడారు. వైరా ప్రాంతం పూర్తిగా వ్యవసాయా ధారిత మై ఉన్నందున రైతుల కు ప్రత్యేక సేవలు అందిస్తామని అన్నారు. గృహ నిర్మాణాలకు వాహన కొనుగోలుకు రుణాలు ఇస్తామన్నారు. బంగారు నగలపై రుణాలు ఇస్తామన్నారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల పై తమ పరిధిలో రెండు లక్షల వరకు ఆపరిధి దాటితే మార్టిజ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. బాలల సేవింగ్స్ విద్యా రుణాలు ఇవ్వనున్నట్లు మాధవి వివరించారు. ఖాతాదారుల అవసరాల మేరకు త్వరలో లాకర్ సౌకర్యం కల్పిస్తామని వివరించారు హాజరైన భవన యజమానులు నలజాల సత్యనారాయణ ఉదయశ్రీలను ఖాతాదారులను బ్యాంక్ సిబ్బంది శాలువాలు పూలగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ టి చక్రధర్, డి ఎం మైలారప్ప డి ఎం అలోక్ మిశ్రా ,సిబ్బంది పాల్గొన్నారు

# దివంగత సీఎం నందమూరికి నివాళులర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జనవరి 18 (నినాదం న్యూస్)** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి చౌరస్తాలో కమ్మ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్, అన్నదాన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవ సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్, మాజీ కౌన్సిలర్ రంగారావు, ఎస్. వీరబాబు, సురేష్, వేను, అమోగ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు, సాయి తులసి, ఝాన్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 130డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, శ్యామ్, నర్సింహా రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, రాజు చారి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జనవరి 18 (నినాదం న్యూస్)** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పేద పండితులు ఎమ్మెల్యే కసిరెడ్డి మాధవి రెడ్డి దంపతులకు ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి దంపతులను ఆమనగల్ మార్కెట్ చైర్పర్సన్ యాట గీతా నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాసరెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ , ఆమనగల్లు మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి, కోలుకులపల్లి మాజీ సర్పంచ్ బట్టు అనురాధ, ఆమనగల్లు మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి , శేఖర్ గౌడ్, మల్లేష్ గౌడ్, సుమన్ లు పూలమాలలు, శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక అభినందించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల సంబరాలు

**28న చేవెళ్లలో సిపిఐ నియోజకవర్గ జనరల్ బాడీ మీటింగ్ ను విజయవంతం చేయండి**

**భారత కమ్యూనిస్టు పార్టీ గొప్పతనాన్ని ప్రజలకు చెప్పండి**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుకే రామస్వామి పిలుపు**



**చేవెళ్ల జనవరి18(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామము అయినా నారాయణ దాసుగూడ లో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన జెండా ఆవిష్కరణ గ్రామ కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కే రామస్వామి హాజరై సిపిఐ నూతన జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ పట్టణంలో ఏర్పడిందని భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని ఎంతోమంది అమరులు అయ్యారని ఎంతోమంది జైల్లో జీవితకాలం గడిపారని కార్మికుల పక్షాన కర్షకుల పక్షాన రైతుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి వారి హక్కులు సాధించటంలో భారత కమ్యూనిస్టు పార్టీని గొప్ప పాత్ర ఉందని కొనియాడారు అదేవిధంగా తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి పోరాటం చేసింది రజాకాలను తరిమికొట్టింది సిపిఐ పార్టీ అని ఇలాంటి గొప్ప చరిత్రను కార్యకర్తలు నాయకులు గ్రామ గ్రామాన వాడవాడలా ప్రజలకు తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఒక ప్రకటనలో తెలిపారు అదేవిధంగా ఈనెల 28వ తేదీన చేవెళ్లలోని కె జి ఆర్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ఉంటుందని ఈ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపి రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోణం లేని సాంబశివరావు గారు హాజరు అవుతున్నారని పార్టీ శ్రేయోభిలాషులు రైతులు కర్షకులు కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జనరల్ బాడీ మీటింగ్ ను విజయవంతం చేయాలని తెలిపారు అదేవిధంగా ప్రజా సంఘాల నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని ఏఐటీయూసీ కార్యదర్శిగా హాసన్ రైతు సంఘం కార్యదర్శిగా బాలరాజ్ మహిళా సంఘం కార్యదర్శిగా కళావతి ఆండాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి కందవాడ గ్రామ కార్యదర్శి బండ ఎలీషా బీరప్ప శ్రీకాంత్ రామచందర్ నరసింహులు బాలరాజ్ లలిత మీనాక్షి సుగుణమ్మ హసన్ తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాద్ పీఎంజే జ్యువెల్స్

# నూతన స్టోర్ ప్రారంభం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 18 (నినాదం న్యూస్) :** ప్రముఖ ఆభరణాల సంస్థ పీఎంజే జ్యువెల్స్ నూతన షోరూంను నగరంలోని హైదరాబాద్ రోడ్డులో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పీఎంజే జ్యువెల్స్ నిజామాబాద్ స్టోర్స్ హెడ్ వడ్నాల కమల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడారు. నిజామాబాద్‌లోకి పీఎంజే జ్యువెల్స్ విస్తరించడం ఆనందంగా ఉందన్నారు. నాణ్యత, చేతిపనుల పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయమని పొగిడారు. ఈ కొత్త స్టోర్ నిజామాబాద్ తో పాటు చుట్టుపక్కల ప్రజలకు అధ్భుతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని, ఈ ఆసక్తిని మరింత పెంచుతుందని తెలిపారు. మహేశ్వరం మధన్ కుమార్, వడ్నాల కమల్ మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన రిటైల్ షాపింగ్ చేసే సమయంలో వ్యక్తిగతీకరించిన ఆతిథ్యాన్ని అనుభవించడానికి తాము ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నామన్నారు. నిజామాబాద్‌లోని పీఎంజే జ్యువెల్స్ కొత్త స్టోర్ సైతం ఇన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తున్న ఘనమైన వారసత్వాన్ని ప్రతిధ్వనిస్తుందని అన్నారు. దక్షిణ భారతదేశంతో పాటు యూఎస్ఏ అంతటా విస్తరించి ఉన్న స్టోర్‌ల వృద్ధిలో ఈ నూతన చేరిక దూకుడుగా ముందుకు సాగుతున్న ఈ బ్రాండ్ యొక్క విస్తరణ ప్రణాళికలనుప్రతిబింబిస్తుందని తెలిపారు.

## యువకులకు నాయకత్వ లక్షణాలు

# కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్

## మాజీ జెడ్పిటిసి వీరు నాయక్



**ఖమ్మం, జనవరి18( నినాదం న్యూస్):** నాటి యువకులకు నాయకత్వ లక్షణాలు నేర్పించి నేటి నాయకులుగా గుర్తించబడే విధంగా కృషి చేసింది మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మాజీ జెడ్పిటిసి వీరు నాయక్ అన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన వ్యతిరేకంగా పార్టీ స్థాపించినా 9 నెలలోనే ముఖ్యమంత్రి అయ్యి, యావత్ దేశం ఆయన వేపు చూసి విధంగా చేశారని అన్నారు. అప్పటిదాకా పేదలను పట్టించుకోని ఆయా పార్టీలను, దృష్టిలో ఉంచుకొని ప్రతీ పేదవాడికి 2 రూపాయలకే కిలో బియ్యం పథకానికి శ్రీకారం చుట్టిన మానేడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రతి కుటుంబంలో మగవారితో పాటు, ఆడవారికి కూడా ఆస్తిలో సమాన వాట కల్పించాలని పోరాడింది ఎన్టీఆర్ అని అన్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి, వారు రాజకీయంగా ఆర్థికంగా నిలబడే విధంగా ప్రోత్సహించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.

## నందమూరి తారకరామారావు వర్ధంతి



**అల్వాల్, జనవరి 18 (నినాదం న్యూస్):** నటసార్వభౌములు తెలుగుదేశం పార్టీ స్థాపించిన, ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పనిచేసిన నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గొల్లగూడ కమాన్ సుభాష్ నగర్ లో మల్కాజ్గిరి పార్లమెంటరీ అడాక్ కమిటీ నెంబర్ బి శ్రీనివాస్, మల్కాజ్గిరి నియోజకవర్గం కోఆర్డినేటర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నందమూరి తారక రమారావు కుఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు ప్రజలకు ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లిన మహా నాయకుడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూరి , నర్సింగ్ రావు , సురేందర్ రెడ్డి బాలనర్సయ్య, రాము ,సత్యం నిమ్మకూరు, విభవ్, అశోక్ మహిళా నాయకు రాలు జగని, అభిమానులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జిల్లా కన్వినర్‌గా 'రమణమూర్తి'

**- రాష్ట్ర నాయకుల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక**

**- కృషికి తగిన పదవి లభించిందని ప్రశంసలు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా చర్ల మండలానికి చెందిన తోటమల్ల రమణమూర్తి ఎన్నికైనారు. శనివారం పాల్వంచ పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో జరిగిన మాల మహానాడు ముఖ్య శ్రేణుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి అశోద భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్‌రావుల సమక్షంలో ఈ ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లుగా జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెళ్ళ గణపతి వెల్లడించారు. జాతీయ మాల మహానాడుని గ్రామస్థాయిలో పటిష్ఠ పర్చి ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మాలలను సంఘటితంగా భాగస్వాములను చేయడంలో, స్వయంగా తనే బాధ్యతలు చేపట్టి భద్రాచలం నుంచి ప్రారంభించిన పాదయాత్ర (రాష్ట్ర జాతా) విజయవంతం చేయడంలో రమణమూర్తి చేసిన కృషికి ఫలితంగా ఈ పదవి లభించడం అభినందనీయమని మాల మహనాడు నాయకులు కొంగూరు రమణారావు, తడికల లాలయ్య, కొంగూరు నర్సింహరావు, సాల్మన్, బోళ్ళ వినోద్, కొంగూరు సత్యనారాయణ తదితరులు అభినందించారు. ఈ పదవి ద్వారా రమణమూర్తి అందరిని సమన్వయం చేస్తూ జిల్లాలో మాల మహానాడుని పటిష్టపర్చి మాలల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# ప్రజా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి :

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్**



**మహేశ్వరం, జనవరి 18 ( నినాదం న్యూస్) :** అన్ని వర్గాల ప్రజలు కు లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నాడని భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించి పేద ప్రజల మన్ననలను పొందిన మొట్టమొదటి వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**మహేశ్వరం, జనవరి 18 (నినాదం న్యూస్)**కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో నిన్న మధ్యాహ్నం గుజ్జుల సత్యమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ కలిసి రూ.6 వేలు వారి కుంటుంబానికి తక్షణ సహాయం గా అందించి సంతాపం తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ మాజీ సర్పంచ్ రఘుపతి గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కృష్ణయ్య, జంగయ్య, జంగయ్య, ఆశన్న వెంకటాచారి బిక్షపతి రవి శ్రీశైలం శ్రీను సాయినాథ్ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

# క్రీడల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : వేం నరేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 19 (నినాదం) :** క్రీడల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. కెపిహెచ్బి కల్చర్, వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్" వాల్ పోస్టర్ ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు అన్ని విధాల ప్రోత్సాహాన్ని అందజేస్తుందని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవలే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులకు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించి వారిలోని సృజనాత్మకతను సమాజానికి తెలియజేయడం జరిగిందన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జాతీయస్థాయి క్రీడా పోటీలకు పంపించేందుకు కూడా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్నారు. కెపిహెచ్బిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.సంజీవరావు, ఏ బ్లాక్ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, నాయకులు నరసింహ, కొండల్ రెడ్డి, రేష్మ, కుమ్మబాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాక్సింగ్ పోటీలలో విజేతగా నిలిచిన పొన్నగంటి కృష్ణ కిషోర్

**అభినందించిన మేయర్ దంపతులు**





**కుత్బుల్లాపూర్, జనవరి 18 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ త్రీ కి చెందిన దస్తగిరి కవిత దంపతుల కుమారుడు పొన్న కంటి కృష్ణ కిషోర్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో విజేతగా నిలవడంతో మేయర్ దం పతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు అభినం దిస్తూ శాలువా కప్పి, ప్రశంసా పత్రం అంద జేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవలే నిర్వహించిన సౌత్ జోన్ బాక్సింగ్ చాంపియన్షిప్ 2025, బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పాండిచ్చేరి అమెచ్యూర్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలు 46-49 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన పొన్నకంటి కృష్ణ కిషోర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో మెడల్ సాధించిన కృష్ణ కిషోర్ ను అభినందిస్తూ భవిష్యత్ లో మరెన్నో పథకాలు సాధించి మన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు గొప్ప పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## మేయర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కోఆప్షన్ సభ్యురాలు జ్యోతి



**కుత్బుల్లాపూర్, జనవరి 18 (నినాదం న్యూస్)** ఇబ్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో అవసరమైన ప్రాంతాలలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కో ఆప్షన్ సభ్యురాలు సిహెచ్ జ్యోతి మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ సాబేర్ అలీ కి వినతి పత్రం అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్ హిల్స్ కాలనీ నుండి సాయిబాబా దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణము, కేకేఎం కాలనీ ఫేసు 3 నుండి సత్యం ఎల్ఐసిలో ఓపెన్ కి ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. కేకేఎం కాలనీ ఫేస్ 5 పూజిత ఎంక్లేవ్ లో కమిటీ భవనం పూర్తి చేయాలి, 15వ 16వ డివిజన్లో మహిళల కోసం ఏర్పాటు చేసిన డ్వాక్రా భవనాల నిర్మాణం పూర్తి చేయించాలి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పోలిక సదుపాయాలు కల్పించి స్థానికుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి. రాజీవ్ గాంధీ మేటర్ లో ఉన్న వైకుంఠధామములు అభివృద్ధిపరిచి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో మోక్ష సభ్యురాలు సిహెచ్ జ్యోతి కోరారు.

# కేటీఆర్ అబద్ధాలు చెప్పడం మానుకో..

**మీరు ధర్నా చేసేది రైతుల కోసం కాదు.**

**మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, దొంగ దీక్షలు**

**పద్దెళ్లలో మీరు చేయని అభివృద్ధి పనులు మేము చేస్తున్నాం**

**26న రైతు భరోసా ఎకరాకు 12 వేలు**

**అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇస్తున్నాం**

**ప్రెస్‌మీట్‌లో పామేన భీమ్ భరత్ వెల్లడి**



**చేవెళ్ల జనవరి 18(నినాదం న్యూస్):** కేటీర్ అబద్దాలు చెప్పడం మానుకోవాలని, మీరు 10 ఏళ్లలో చేయలేని, అభివృద్ధి పనులను మేము చేసి చూపిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భరత్ అన్నారు. శుక్రవారం షాబాద్ లో కేటీఆర్ చేసిన,వ్యాఖ్యలపై శనివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలేనని, అబద్దాలను చెప్పుకోవడం మానుకోవాలని, గత 10ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వాసం సృష్టించిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ పదేళ్లలో చేయలేని అభివృద్ధి పనులను, కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా హామీలను అమలు పరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడిచిన సమయంలో అనేక వాగ్దానాలను నెరవేరుస్తూ సుస్థిర పాలనను అందిస్తుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని అన్నారు. గత పది ఏళ్ల సంవత్సర కాలంలో టీఎస్పీఎస్సీ ని అస్తవ్యస్తం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను అధికారంలోకి వచ్చిన వెంబడే 55 వేల ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగుల జీవితాలను వెలుగు నింపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస. రైతులకు ధాన్యం కొనుగోలు కింద అదనంగా 500 రూపాయలు బోనస్ వంటి హామీలను నెరవేరుస్తూ సమర్థవంతమైన పాలను అందిస్తున్నామని అన్నారు. ఈనెల జనవరి 26 రిపబ్లిక్ డే రోజు ప్రతి రైతు కి రైతు భరోసా కింద సాగు చేస్తున్న ప్రతి ఎకరాకి పన్నెండు వేల రూపాయలను అందిస్తామని అన్నారు. ఏడాది కాలంలోనే 54 వేల కోట్ల నిధులను వ్యవసాయ రంగానికి అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది అన్నారు. ఎకరాకు 15000 రైతు భరోసా ఇచ్చేవాళ్లం మీరు చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు నెలకు కోట్లు వడ్డీ కట్టలేక ప్రభుత్వం తల్లడిల్లి పోవాల్సి వస్తుంది. రిపబ్లిక్ డే నుండి అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రతి ఏటా నాలుగు లక్షల 50వేల మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలోసర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ రామ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పెంటా రెడ్డి భార్గవ్ రామ్ చెన్నయ్య మాజీ ఎంపిటిసి అశోక్ పామేన నరసింహులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా నాయకులు చేవెళ్ళ నియోజక వర్గం సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం





**చేవెళ్ల జనవరి 18 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ గ్రామంలో అంబేద్కర్ యువజన భవన్ లో వెల్ఫున్ ఫౌండేషన్, ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు సుమారు 120 మంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వెల్ఫున్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ఖ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకొని కంటి వైద్యులు సూచించిన విధంగా కంటి అద్దాలు వాడడం లేదా అవసరమైన కంటి ఆపరేషన్ చేయించుకోవాలని అన్నారు. సరైన పోషక ఆహారం తీస్కోవడం ద్వారా కంటి సమస్యలను దూరం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 మందికి ఆపరేషన్ కోసం 26 మందికి కంటి అద్దాల కొరకు వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ కంటి హాస్పిటల్ నెట్వర్క్ కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి మరియు వెల్స్ ఫన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, బీసీఐ మేనేజర్ పవన్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం

## స్థలాలు అమ్మితే ఊరుకునేది లేదు
## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరిక

**హైదరాబాద్,జనవరి18(ఆర్ఎన్ఎ):** అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చ లేక ఆపసోపాలు పడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం చేసిందని బిఆర్ఎస్ మండిపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఎలాట్లను వేలం వేస్తున్నది. తద్వారా రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నది. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. భూములను అమ్ముకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హౌసింగ్ బోర్డును అభివృద్ధి చేశామన్నారు. 24 ఎకరాల హౌసింగ్ బోర్డు భూములను సుప్రీంకోర్టుకు వెళ్లి కాపాడుకున్నామని చెప్పారు. ఆ భూములను అభివృద్ధి చేయడం మానేసిన కాగ్రెస్ ప్రభుత్వం.. భూములను అమ్మి హైదరాబాద్‌ను నాశనం చేస్తున్నదని విమర్శించారు. 6 గజాల నుంచి 30 గజాల వరకు వేలం నిర్వహించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హౌసింగ్ బోర్డు స్థలాన్ని వదిలేయాలని చెప్పారు. ఈ నెల 24న జరుగనున్న వేలం పాటను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నది రేవంత్‌రెడ్డి సర్కారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఎ÷%-%లాట్లను వేలం వేసి రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరణకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. ఈ వేలం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో మొత్తం 1,400కు పైగా ఓపెన్ ఎ÷%-%లాట్లు (100-500 చదరపు గజాల మధ్య), కరీంనగర్, ఖమ్మం, గద్వాల తదితరజిల్లాల్లో అమ్మకానికి సిద్ధం చేశారు. వీటితోపాటు ఇంకా పూర్తికాని 361 ఇండ్లు అమ్మకానికి పెట్టారు. పోచారం, బండ్లగూడ, నాగోల్ సమీపంలోని రాజీవ్ స్వగృహ గేటెడ్ టౌన్‌షిప్‌లు, జవహర్‌నగర్, గాజులరామారం తదితర ప్రాంతాల్లో ఇంకా అమ్ముడుపోని 700 ఎలాట్లను కాంగ్రెస్ సర్కారు అమ్మే ప్రయత్నం చేస్తున్నది. ఈ ఎలాట్లు 2007 నుంచి ఇప్పటివరకు అమ్ముపోకుండా ఉన్నాయి. 54 కేపీహెచ్‌బీ ఎలాట్లకు ఈ నెల 24న, గచ్చిబౌలి, బాలాజీనగర్, భరత్‌నగర్‌లోని ఏడు ఎలాట్లకు ఈ నెల 30న, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని 42 ఎలాట్లకు వచ్చేనెల 5న వేలం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా వాటికి ఫిబ్రవరిలో, మార్చిలో వేలం వేయనున్నట్టు తెలిసింది. ఆర్బీఐ నుంచి అప్పుచేసినా బండి నడవకపోవడంతో ఆర్థికలోటును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇండ్లస్థలాలు, అమ్ముడుపోని ఎ÷%-%లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు రాష్ట్ర ఆదాయం రూ.1.03 లక్షల కోట్లుగా ఉన్నది. నిరుడు ఇదే కాలంలో రూ.1.11 లక్షల కోట్లు వచ్చింది. నవంబర్ చివరి నాటికి మొత్తం ఆదాయం సుమారు రూ.1.41 లక్షల కోట్లు ఉండగా, వ్యయాలు రూ.1.38 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈలోగా రూ.2,621 కోట్ల రుణాలు, చెల్లింపుల కోసం ఖర్చుచేశారు. దాంతో రాష్ట్రానికి రూ.14,288 కోట్ల ఆదాయ లోటు, రూ.37,850 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడిరది. ఈ లోటును స్థలాలు, ప్లాట్ల వేలం ద్వారా పూడ్చుకోవాలని భావిస్తున్నది.

# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

### మరమ్మతులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం.. దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

**హైదరాబాద్,జనవరి18(ఆర్ఎన్ఎ):** ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷%-%డ్గం÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహా నేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీల్కెనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబ సభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

## ముదిరాజ్ డిమాండ్ల సాధనకు
# "ప్రజా చైతన్య యాత్ర"



**చెవెళ్ల జనవరి 18(నినాదం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి సకాలంలో స్పందించి ముదిరాజ్ లను బీసీ -డీ నుంచి బీసీ-అఏ జాబితాలోకి మార్చాలని చేవెళ్ల ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం, డాక్టర్ శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నేడు18 వ తేదీ నుంచి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాల లోని ముదిరాజ్ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముదిరాజ్ లను బీసీ -డి నుంచి నుండి బిసి -ఏ కి మారుస్తా అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి సకాలంలో హామీలను అమలు చేయాలని అన్నారు.అదేవిధంగా ముదిరాజ్ కార్పొరేషన్ కు 2000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కులగణన అనంతరం ముదిరాజ్ కులానికి శాసన సభ సీట్ల కేటాయింపు కూడా చేయాలని కోరారు బీసీ లకు 42% రిజర్వేషన్ ఇస్తా అన్నారు అది అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఊరడి నర్సింలు, తెలుగు శ్రీనివాస్ చేవెళ్ల ముదిరాజ్ యువజన అధ్యక్షులు, మాదారం గోపాల్, ఊరడి రాంప్రసాద్ , కావలి శ్రీనివాస్ , బట్టిగారి గణేష్ , కృష్ణమోహన్, నరేష్, శివ కుమార్, కావలి నవీన్ కుమార్, భార్గవ్ , రాజు, జనార్దన్ మరియు చేవెళ్ల నియోజక వర్గం నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు



**మహేశ్వరం, జనవరి 18 ( నినాదం న్యూస్) :** తెలంగాణాలోనే ప్రఖ్యాతిగాంచిన మైసిగండి మైసమ్మ ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా దేవాలయంలో మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకముందు వేద పండితులు ఆయనకుపూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భక్తుల సహకారంతోనే,ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలురూపొందించి, అమలు చేస్తామన్నారు. అందుకోసంరూ. 5 కోట్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఆయనకాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్, గూడూరుశ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట గీత నర్సింహా ముదిరాజ్,ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు బిచ్య నాయక్, నాయకులు జక్కు అనంతరెడ్డి, హీరాసింగ్, ఇమ్రాన్, అశోక్, భక్తులు అభిమానులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సహాయకునిపై
# భూమి యజమాని దాడి

**మంథని జనవరి 18 (నినాదం న్యూస్):** ముత్తారం గ్రామ సహయకుని పై భూమి యజమాని దాడి చేసినా అదికారులు స్పందించక పోవడం పై గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు మండలంలో గత 15 రోజుల నుండి నేషనల్ హైవే పనులు సాగుతున్నాయి.మూడు రోజుల క్రితం నేషనల్ హైవే హద్దులు ఏర్పాటు చేయడానికి వచ్చిన అధికారులతో కలిసి గ్రామ రెవెన్యూ సహాయకుడు వెళ్ళాడు. మండల కేంద్రంలో హద్దులు ఏర్పాటు చేస్తున్న క్రమంలో భూ యజమాని తనపై చేయి చేసుకున్నాడని చేయి చేసుకున్నప్పటికీ మిగతా అధికారులు చోద్యం చూస్తున్నారని బాదితుడు అవేదన వ్యక్తం చేసాడు. అదికార్లకు ముడుపులు చెల్లించి కింది స్థాయి అదికార్ల పై చేయి చేసుకుంటే అదికార్లు పట్టించుకోకపోవడంపై ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తి రేవేన్యూ కార్యలయం లో రైతుల నుండి సేకరించినా ముడుపులను అదికారికి అందిస్తున్నాడని సమచారం